# క్రీ.పూ. 6వ శతాబ్దంలో రాజకీయ, మత సంస్కరణ ఉద్యమాలు

1. క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి సమాజంలోని వివిధ వర్గాల మధ్య ద్వేషభావం ఏర్పడటానికి ప్రధాన కారణం?

జ. వర్ణవ్యవస్థ బలపడటం

2. జ్ఞానం ద్వారా మోక్షం పొందొచ్చని తెలిపినవి?

జ. ఉపనిషత్తులు

3. బౌద్ధ, జైన మతాలు ప్రధానంగా ఏం బోధించాయి?

జ. అహింస

4. జైన మత ప్రబోధకులను ఏమని పిలుస్తారు?

జ. తీర్థంకరులు

5. మొత్తం జైనమత తీర్థంకరుల సంఖ్య?

జ. 24

6. మొదటి జైనమత తీర్థంకరుడు?

జ. వృషభనాథుడు

7. చివరి జైనమత తీర్థంకరుడు?

జ. వర్ధమాన మహావీరుడు

8. జైన మత 23వ తీర్థంకరుడు?

జ. పార్శ్వనాథుడు

9. వర్ధమాన మహావీరుడి జీవితకాలం?

జ. క్రీ.పూ. 540–468

10. వర్ధమాన మహావీరుడు జన్మించిన ప్రదేశం?

జ. కుందగ్రామం(వైశాలి)

11. 'జీనుడు' అంటే?

జ. కోర్కెలను జయించిన వాడు

12. ఎన్ని సంవత్సరాల వయస్సులో వర్ధమాన మహావీరుడు 'జీనుడు' అయ్యాడు?

జ. 12

13. వర్ధమాన మహావీరుడు ఎక్కడ నిర్యాణం(మరణం) చెందాడు?

జ. పావాపురి(బీహార్)

14. 'జెండ్‌అవెస్తా' అనే మతగ్రంధాన్ని రచించిన ప్రవక్త?

జ. జొరాస్టర్(ఇరాన్)

15. నేటి మనదేశంలోని పారశీకులకు పూర్వీకులు?

జ. జొరాష్ట్రియన్లు

16. జైనమత గ్రంధాలను ఏమని పిలుస్తారు?

జ. అంగాలు

17. జైనమత సారాంశాన్ని వివరించేవి?

జ. త్రిరత్నాలు

18. త్రిరత్నాలు తెల్పండి?

జ. సరైన విశ్వాసం, సరైన జ్ఞానం, సరైన క్రియ

19. జైనమత బోధనలను ఏమని పిలుస్తారు?

జ. పంచవ్రతాలు

20. పంచవ్రతాలను తెల్పండి?

జ. సత్యం, అహింస, ఆస్తేయం, అపరిగ్రహం, బ్రహ్మచర్యం

21. జైన మత ప్రచారం కోసం జైనమత సంఘాన్ని స్థాపించినవాడు?

జ. వర్ధమాన మహావీరుడు

22. జైనమతాన్ని ఆదరించిన మగధ పాలక రాజవంశాలు?

జ. హర్యాంక, నంద

23. ఏ రాష్ట్రాల్లో జైనమతం బాగా వ్యాపించింది?

జ. రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక

24. జైన గుహలున్న ప్రాంతాలు?

జ. ఎల్లోరా(మహారాష్ట్ర), ఉదయగిరి(ఒరిస్సా)

SAKSHI

25. మన రాష్ట్రంలో ప్రఖ్యాత జైనమత కేంద్రం?

జ. కొలనుపాక(నల్గొండ)

26. దిల్వారా జైనమత ఆలయం ఎక్కడుంది?

జ. మౌంట్ అబూ(రాజస్థాన్)

27. జైనమత వాస్తు శిల్పకళకు తార్కాణమైన గోమతేశ్వరుని విగ్రహం ఎక్కడ ఉంది?

జ. శ్రావణ బెళగోళ(కర్ణాటక)

28. జైనమతస్తుల పవిత్ర క్షేత్రం?

జ. శ్రావణ బెళగోళ

29. గౌతమ బుద్ధుని అసలుపేరు?

జ. సిద్ధార్థుడు

30. గౌతమ బుద్ధుని జన్మస్థలం?

జ. లుంబినీ వనం(కపిలవస్తు)

31. మహాభినిష్క్రమణం అంటే?

జ. గౌతమబుద్ధుడు గృహ బంధాల నుంచి విముక్తి పొందడం

32. గౌతమబుద్ధునికి జ్ఞానోదయం ఎక్కడ కలిగింది?

జ. బోధి వృక్షం కింద(గయ)

33. 'ధర్మచక్రపరివర్తనం' అంటే?

జ. బుద్ధుడు ప్రథమంగా చేసిన జ్ఞాన ప్రబోధం

34. గౌతమ బుద్ధుడు మొదటిసారిగా జ్ఞానబోధ చేసిన ప్రదేశం?

జ. మృగదావనం(సారనాథ్)

35. బుద్ధుడి శిష్యుడైన మగధరాజు?

జ. అజాతశత్రువు

36. బౌద్ధమతాన్ని ఆదరించిన చక్రవర్తులు?

జ. అశోకుడు, కనిష్కుడు, హర్షుడు

37. బుద్ధుడు నిర్యాణం(మరణం) చెందిన ప్రదేశం?

జ. కుశినగరం(క్రీ.పూ.483)

SAKSHI

38. గౌతమబుద్ధుడు ప్రవచించిన ఆర్యసత్యాలు?

జ. ప్రపంచం దుఃఖమయం

కోర్కెలే దుఃఖానికి కారణం

కోర్కెలను జయించడంతోనే దుఃఖ నివారణ జరుగుతుంది

దానికై అష్టాంగమార్గాలను ఆచరించాలి

39. అష్టాంగా మార్గాల్లోని ఎనిమిది సూత్రాలు?

జ. సరైన వాక్కు సరైన క్రియ సరైన జీవనం సరైన శ్రమ

సరైన ఆలోచన సరైన ధ్యానం సరైన నిశ్చయం సరైన దృష్టి

40. బౌద్ధమత గ్రంధాలు ఏ భాషలో రాశారు?

జ. ప్రాకృతం

41. బౌద్ధమత పవిత్ర గ్రంధాలను ఎలా పిలుస్తారు?

జ. త్రిపీఠికాలు

42. ఆచార్య నాగార్జునుడు రచించిన గ్రంధాలు?

జ. సుహృల్లేఖ, రసరత్నావళి

43. కార్లీ బౌద్ధ గుహలు ఎక్కడ ఉన్నాయి?

జ. మహారాష్ట్ర

44. బౌద్ధమతాన్ని జాతీయ ధర్మంగా రూపొందించి విశేష వ్యాప్తి చేసిన చక్రవర్తి?

జ. అశోకుడు

45. గాంధార శిల్పకళకు ఆద్యుడు?

జ. కనిష్కుడు

46. గాంధార శిల్పకళకు మరో పేరు?

జ. గ్రీకో – బౌద్ధమత కళ

47. గాంధార కళ విశిష్ట లక్షణాలు?

జ. ముఖ లక్షణాలు, నొక్కుల జుట్టు

48. జైనమతంచే ప్రేరణ పొందిన శిల్పకళ?

జ. మధురకళ

49. క్రీ.పూ. 6వ శతాబ్దంలో విద్యాకేంద్రాలు ఎక్కడ ఉండేవి?

జ. ఆరామాలలో

50. రాజులు 'బలి' అనే పన్నును ఎందుకు వసూలు చేశారు?

జ. ప్రజల ప్రాణాలు, ఆస్తిని కాపాడేందుకు

51. క్రీ.పూ. 6వ శతాబ్దంలో భూమి శిస్తు ఎలా ఉండేది?

జ. పంటలో 1/6వ వంతు

52. ఆజీవకులు ప్రచారం చేసింది?

జ. నిర్ణయ వాదం

53. ఆజీవకుల ప్రధాన ప్రచారకర్త?

జ. మక్కాలిగోసల

54. శూన్యవాదాన్ని ప్రచారం చేసినవాడు?

జ. ఆజీతకేశ కంబలి

55. చార్వకుల వాదం?

జ. శూన్యవాదం/భౌతికవాదం

56. సృష్టిలో ఏదీ శాశ్వతం కాదని నమ్మేవారు?

జ. చార్వకులు

57. పార్శ్వనాథుడి నాలుగు సూత్రాలకు అదనంగా 'బ్రహ్మచర్యాన్ని' చేర్చినవాడు?

జ. వర్ధమాన మహావీరుడు

58. వర్గవ్యవస్థను ఖండించినవాడు?

జ. వర్ధమాన మహావీరుడు

59. హిందూమతానికి సన్నిహితంగా ఉండే మతం?

జ. జైనమతం

60. పాటలిపుత్రలో జైనమత పరిషత్తును ఏర్పాటు చేసినవాడు?

జ. చంద్రగుప్తుడు

61. జైనమతంలో శ్వేతాంబర ధారణను సమర్థించినవాడు?

జ. పార్శ్వనాథుడు

SAKSHI

62. జైనసంఘంలో ఐకమత్యాన్ని నెలకొల్పడానికి సమావేశం ఏర్పాటు చేసిన రాజు?

జ. కళింగ భారవేలుడు

63. గౌతమ బుద్ధుడు బోధి వృక్షం కింద బోధ జ్ఞానం పొందడాన్ని ఏమంటారు?

జ. సంబోధిని

64. మొదటి బౌద్ధ సంగీతి అధ్యక్షుడు?

జ. మహాకశ్యపుడు(రాజగృహం)

65. మొట్టమొదటి బౌద్ధ సంగీతిని నిర్వహించినవాడు?

జ. అజాతశత్రువు

66. బౌద్ధమతంలో మహాయానాన్ని ప్రచారం చేసినవాడు?

జ. నాగార్జునుడు

67. బౌద్ధ భిక్షువులు బౌద్ధ మత ప్రచారం కోసం ఉపయోగించిన భాష?

జ. సంస్కృతం

SAKSHI